క్లుప్తంగా

2న నాటక ప్రదర్శన

మహబూబ్‌నగర్‌ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కళాభవన్‌లో జనవరి 2న సంఘం శరణం గచ్ఛామి నాటకం ప్రదర్శిస్తున్నట్లు ఎస్సీ సంక్షేమశాఖ అధికారి పాండు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంబేడ్కర్ జీవితం ఆధారంగా ఉండే నాటకం సాయంత్రం 5గంటలకు ప్రారంభమవుతుందని, జిల్లా ప్రజలు, సంఘాల నాయకులు , ఉద్యోగులు వీక్షించాలని సూచించారు.

ఓబీసీ అధ్యక్షుడిగా తిరుపతి

స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా బాలానగర్‌కు చెందిన ఎస్.తిరుపతి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు తిరుపతికి డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో ఓబీసీ విభాగాన్ని బలోపేతం చేస్తానని అన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ప్రజల్లో అవగాహన కోసం మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువికాసం చేయూత వంటి లాంటి పథకాలను క్యాలెండర్‌లో పొందుపరిచినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు. ఉర్దూ మీడియం పాఠశాలలకు ప్రభుత్వ భవనాలు నిర్మించాలని, ముస్లిం యువతకు 100 శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ముస్లిం శ్మశాన వాటికల కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు జహంగీర్‌బాబా, మహ్మద్ యాఖూబ్, షేక్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

బుడగ జంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

దేవరకద్ర: ఎస్సీ రిజర్వేషన్లలో తమకు ప్రాధాన్యత కల్పించాలని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి మండల కమిటీ అధ్యక్షుడు సిరిగిరి పరుశురాం డిమాండ్ చేశారు. శనివారం దేవరకద్ర విద్యుత్ సబ్‌స్టేషన్ చౌరస్తాలో సమితి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు రాములు, బుర్రప్ప పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శంకర్‌నాయక్

గండేడ్: ఉమ్మడి గండేడ్ మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ఎంపీఓ శంకర్‌నాయక్ నియమితులయ్యారు. కాగా ఇదివరకు ఉన్న ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి శనివారం పదవీవిరమణ పొందడంతో విధులు ముగించుకున్న తర్వాత మండల ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు వీడ్కోలు పలికారు.

భూములు ఇవ్వాలని బెదిరిస్తున్నారు

అడ్డాకుల: మూసాపేట మండలం కనకాపూర్ తండాకు చెందిన రైతులు ఓ కంపెనీ ప్రతినిధులు వారి భూములను తమకే విక్రయించాలని బెదిరిస్తున్నట్లు శనివారం వేములలో ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. జానంపేట శివారులోని 30 ఎకరాల భూమి కంపెనీ సమీపంలో ఉండటంతో వాటిని తమకే విక్రయించాలని రెవెన్యూ అధికారులతో ఒత్తిడి తెస్తున్నట్లు వాపోయారు. రెవెన్యూ అధికారులు నోటీసులు పంపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు పంపిన నోటీసులను ఎమ్మెల్యేకు అందజేశారు. దీంతో అధికారులతో విచారణ చేయించి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

నవాబుపేట: మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యంపై పోలీసులకు శనివారం ఫిర్యాదు అందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. లోకిరేవుకి చెందిన వెంకటేష్‌గౌడ్ పదేళ్లుగా మతిస్థిమితం సరిగా లేక తిరిగేవాడు. ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి వచ్చేవాడు. కాగా రెండు నెలల క్రితం అలాగే వెళ్లి ఇప్పటికీ తిరిగి రాలేదు. ఎంతవెతికినా లాభం లేకపోవడంతో అతడి భార్య కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసును మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఆనంద్ తెలిపారు.

నేడు చెక్కుల పంపిణీ

దేవరకద్ర: మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పంపిణీ చేయనున్నారు. ఈమేరకు క్యాంపు కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది.

అనుమతి ఇవ్వొద్దు

జడ్చర్ల: మున్సిపాలిటీ పరిధిలోని బూరెడ్డిపల్లిలో 7,8 సర్వే నంబర్లలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న వెంచర్‌లో లేఅవుట్‌కు అనుమతి ఇవ్వొద్దని అరవింద్‌కుమార్ రెడ్డి శనివారం మున్సిపల్ కమిషనర్ షేక్‌కు ఫిర్యాదు చేశారు. తమకు సంబంధించిన భూ సమస్య ఉన్నదని వివరించారు.

వైభవంగా అక్షతల శోభాయాత్ర


అక్షతలతో ర్యాలీగా బయలుదేరుతున్న భక్తులు


బాలానగర్‌లో..

జడ్చర్ల టౌన్: అయోధ్యరామ పూజిత అక్షతలను ఇంటింటికి చేరవేసే కార్యక్రమంలో భాగంగా శనివారం జడ్చర్ల హౌజింగ్‌బోర్డు కాలనీ ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్న అక్షతలకు స్థానిక శ్రీరామతీర్థభక్తబృందం ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారిపై శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జైశ్రీరాం అంటూ కొట్టిన జేజేలు మిన్నంటాయి.

బాలానగర్: మండల కేంద్రానికి చేరిన శ్రీరాముడి అక్షతలను కలశాలతో భజరంగ్‌దళ్, విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాండ్ల ప్రభాకర్, తిరుపతి, విష్ణుమూర్తి, ఆచారి, ఉప్పల సునీల్, సంపత్ కుమార్, హన్మంత్ పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్: అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఇసుక, మైనింగ్, కబ్జాలు ఇలా ఏదైనా సరే చట్టవిరుద్ధంగా చేసేవాటిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎంతోమంది భూకబ్జాలకు పాల్పడ్డారని, ఇసుక మాఫియాతో కుమ్మక్కై య్యారని, మైనింగ్ ఇష్టారీతిగా చేశారని, ఓవర్‌లోడ్ వాహనాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. విషయంపై మైనింగ్ అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టే విధంగా చూస్తామన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఎమ్మెల్యే లెటర్‌పై తానే స్వయంగా ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా ఇతరులు కూడా ఫిర్యాదు చేసి పత్రాన్ని తనకు కూడా వాట్సాప్ లేదా ఈమెయిల్ చేయాలని సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ముందస్తుగా నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించారు. మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, తిరుపతి, వెంకట్ రెడ్డి, వెంకట్‌నాయక్, బుజ్యానాయక్, బీల్యానాయక్, హతిరాం, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తన పుట్టిన రోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లెక్చరర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.

'వంద పడకల ఆస్పత్రే'


మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య

జడ్చర్ల: పట్టణంలో పూర్తిస్థాయిలో వంద పడకల ఆస్పత్రి నిర్మించామని.. సిబ్బంది నియామకం మాత్రమే పెండింగ్‌లో ఉందని జడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య అన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి 30 పడకల ఆస్పత్రేనంటూ రాజకీయపరమైన విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయించి అందుకు తగిన విధంగా నిర్మాణం చేయించి ప్రారంభించారని పేర్కొన్నారు. సిబ్బంది నియామకంలో మాత్రం వెనువెంటనే ఎన్నికలు రావడంతో కొంత అవరోధం కలిగిందన్నారు. కాగా ఇటీవల ఆస్పత్రి సూపరింటెండెంట్ సిబ్బంది నియామకం, సదుపాయాలపై ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారని పేర్కొన్నారు. దానినే చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రస్తుత ఎమ్మెల్యే వ్యవహరించారని అన్నారు. ఇప్పటికైనా విమర్శలు చేయడం మానుకొని.. ఆస్పత్రికి సరిపడా వైద్యులు తదితర సిబ్బందిని నియమించేందుకు ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు నందకిషోర్‌గౌడ్, దేవ, సతీష్, నాయకుడు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సాయన్న మృతి తీరనిలోటు

గండేడ్: మాజీ వైస్ ఎంపీపీ కాల్వకాడి సాయన్న మృతి తీరనిలోటని నాయకులు అన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతిచెందడంతో శనివారం నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, సర్పంచ్ పుల్లారెడ్డి, మాజీ సర్పంచులు అనంతలక్ష్మారెడ్డి, బోయిని గోపాల్ తదితరులు ఉన్నారు. వెన్నచేడ్‌కు చెందిన సాయన్న ఎస్ఎంసీ చైర్మన్‌గా, 2001లో ఎంపీటీసీగా గెలుపొందారు. వైస్ ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించారు.

ఏక్షపక్షంగా కట్టబెట్టడం సరికాదు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ప్రజాపాలన దరఖాస్తుల ప్రింటింగ్ పని ఏకపక్షంగా కేటాయింపు చేయడంపై పట్టణంలోని ప్రెస్‌ల యాజమానులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా టెండర్ నిర్వహించి అప్పగించాల్సి ఉన్నా అధికారులు ఒకరికే కట్టబెట్టారని అన్నారు. గతంలోనూ ఇలాంటి చర్యలకే పాల్పడినట్లు పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ జి.రవినాయక్ కలిసి భవిష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని కోరారు. ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్‌తో చర్చించడం లేదా టెండర్ నిర్వహించి పనులు అప్పగించాలని అన్నారు.

డీఈఓను తొలగించాలి


ఫిర్యాదు చేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: అక్రమాలకు పాల్పడుతున్న డీఈఓ రవీందర్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. డైట్ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా డీఈఓగా ఆర్డర్ తెచ్చుకున్నారని ఆరోపించారు. వనపర్తిలో డీఈఓగా పలు అక్రమాలకు పాల్పడ్డారని, నారాయణపేటలో అక్రమాలకు పాల్పడినందుకు అప్పటి కలెక్టర్ వెంకట్రావ్ ఆయను విధుల నుంచి తొలగించారని అన్నారు. తర్వాత మళ్లీ మహబూబ్‌నగర్‌కు ఇన్‌చార్జ్ డీఈఓగా వచ్చారన్నారు. ప్రతి జిల్లాలోనూ అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. విషయంపై స్పందించిన ఎమ్మెల్యే అవినీతిని ఉపేక్షించేదిలేదని, విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారు. భరత్, సంతోష్‌రాథోడ్, శ్రావణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు ఘన సన్మానం



మహమ్మదాబాద్: గండేడ్ ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి స్వచ్ఛంద పదవీవిరమణ కార్యక్రమానికి ఆర్డీఓ, స్పెషల్ కలెక్టర్ జ్యోతి ముఖ్య అతిగా హాజరై మాట్లాడారు. ఆయన శేషజీవితం సుఖమయంగా ఉండాలని ఆకాంక్షించారు. మచ్చలేని ఉద్యోగిగా పేరు సంపాదించారని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు, సర్పంచ్‌లు నాయకులు రూపేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. తహసీల్దార్‌లు యేసయ్య, నాగలక్ష్మి పాల్గొన్నారు.

షాపు దగ్ధం

వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని 23వ వార్డు వల్లభ్‌నగర్‌లో మణిదీపిక లేడీస్ కార్నర్ అండ్ జనరల్ స్టోర్‌లో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. కాంగ్రెస్ నాయకుడు నాగరాజు ఎమ్మెల్యే మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా తూడి మేఘారెడ్డి శనివారం షాపును పరిశీలించి, కాలిపోయిన షాపును పంచనామా చేసి రిపోర్ట్ ఇవ్వాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. త్వరలో ప్రభుత్వం తరుపున నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి, షాపు యజమానురాలు స్వప్నకు మేఘారెడ్డి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌గౌడ్ రూ.10వేలు అందించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం 43 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, 122 మందికి షాదీముబారక్ చెక్కులను అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడానికి కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్డీఓ అనిల్‌కుమార్, కౌన్సిలర్ లతాశ్రీ లక్ష్మణ్‌నాయక్, నాయకులు సురేందర్‌రెడ్డి, సిరాజ్‌ఖాద్రీ, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి అనుగ్రహం ఉండాలి..

మహబూబ్‌నగర్ రూరల్: రామచంద్రాపూర్ కాళీకాదేవి అమ్మవారికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహం అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు ఎన్పీ వెంకటేష్, సిరాజ్‌ఖాద్రీ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు మాధవరెడ్డి, గోవింద్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ఆరు గ్యారంటీలు


రాచాలలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ ఆరు గ్యారంటీలను అందిస్తామని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్ష ప్రదర్శించమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. రాచాలలో శనివారం కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి రెండు గ్యారంటీలను అమలు చేశారని, ఇచ్చిన హామీలన్నింటినీ తప్పక అమలు చేస్తారని ప్రజలకు భరోసా కల్పించారు. గత ప్రభుత్వం ఎప్పుడు రేషన్ కార్డులను జారీ చేయలేదని విమర్శించారు. చాలా మంది పేర్లు రేషన్ కార్డుల్లో నమోదు కాక ఇబ్బందులు పడుతున్నారని, వారందరికీ ప్రభుత్వం ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేయనుందని తెలిపారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ ఘన్సీరాం, ఎంపీడీఓ మంజుల, సర్పంచులు తిరుపతయ్య, కల్పన, అరుణ, నాయకులు జగదీశ్వర్, బాలనర్సిములు, నాగిరెడ్డి, విజయమోహన్‌రెడ్డి, శ్రీహరి, భీమన్న, హేమవర్ధన్‌రెడ్డి, సత్యం, డీఎల్‌రెడ్డి, ధర్మారెడ్డి, రవిరాజాచారి, రేవతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి


29వ వార్డులో 'అభయహస్తం' దరఖాస్తులను అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్: మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని శనివారం 21, 29వ వార్డుల్లో నిర్వహించిన 'అభయహస్తం దరఖాస్తుల స్వీకరణలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ రవినాయక్, ఆర్డీఓ అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ 'ప్రజాపాలన'లో భాగంగా మూడో రోజు శనివారం మొత్తం 18,237 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. వీటిలో 392 ఇతర సమస్యలకు సంబంధించినవి ఉన్నాయి. ఒకటో వార్డులో 476, మూడో వార్డులో 901, నాలుగో వార్డులో 655, ఐదో వార్డులో 379, ఆరో వార్డులో 397, ఏడో వార్డులో 492, 11వ వార్డులో 826, 13వ వార్డులో 1,107, 16వ వార్డులో 1,133, 18వ వార్డులో 546, 19వ వార్డులో 429, 21వ వార్డులో 660, 23వ వార్డులో 1,104, 24వ వార్డులో 1,234, 25వ వార్డులో 1,333, 29వ వార్డులో 855, 33వ వార్డులో 1,135, 35వ వార్డులో 694, 40వ వార్డులో 692, 44వ వార్డులో 758, 46వ వార్డులో 832, 47వ వార్డులో 507, 49వ వార్డులో 350 పూర్తిచేసిన దరఖాస్తులను ప్రజల నుంచి తీసుకున్నారు. ఈ కార్యక్రమం ఈ మూడు రోజుల్లోనే 24 వార్డులకు చేరింది. కాగా, ఈనెల 31వ తేదీ (ఆదివారం), జనవరి 1వ తేదీ (సోమవారం) కొత్త సంవత్సరం కావడంతో ప్రభుత్వ సెలవులు ఉన్నందున ఈ కేంద్రాలు తెరుచుకోవు. తిరిగి వచ్చే నెల 2 నుంచి 6వ తేదీ వరకు యధావిధిగా కొనసాగనున్నాయి.

అధికారుల పరిశీలన..

ఇక 24వ వార్డులోని రామయ్యబౌలి, 25వ వార్డులోని పీర్లమసీదు వద్ద నిర్వహించిన ప్రజాపాలన సభలను రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, 35వ వార్డులోని సంజయ్‌నగర్ కమ్యూనిటీ హాలులో ఏఎంసీ పవన్‌కుమార్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా పథకాల కింద సమర్పిస్తున్న దరఖాస్తుదారులకు రసీదులు తప్పకుండా ఇవ్వాలని టీం లీడర్లకు సూచించారు.

■ ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలోని మాచన్‌పల్లి తండా, వెంకటాపూర్ గ్రామాల్లో శనివారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను ఆయన పరిశీలించారు. ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనునాయక్, మంగమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుగూడెం, జమిస్తాపూర్ గ్రామాల్లో తహసీల్దార్ సుందర్‌రాజ్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్‌లు రామచంద్రయ్య, మంగమ్మ పాల్గొన్నారు.

■ జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 13, 14 వార్డుల్లో కమిషనర్ మహమూద్‌షేక్, కౌన్సిలర్లు కుమ్మరి రాజు, జ్యోతి, నందకిశోర్, కోనేటి పుష్పలత గ్రామసభల్లో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 2,645 దరఖాస్తులు వచ్చాయి. ఇక కిష్టంపల్లి, పెద్ద ఆదిరాల, ఆల్వాన్‌పల్లి, పెద్దతండా, కుర్వగడ్డపల్లి, చిన్న ఆదిరాల గ్రామాల్లో ఎంపీడీఓ వెంకటప్రసాద్, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీఓ జగదీశ్, సర్పంచ్‌లు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 1,659 దరఖాస్తులు అందాయి. మూడు రోజులకు గానూ మున్సిపాలిటీ పరిధిలో 5,563, గ్రామాల్లో 4,537 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు.


గద్దెగూడెంలో..


వేపూర్‌లో..

■ రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లిలో కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావ్ పరిశీలించారు. ఆదివారం దరఖాస్తుల స్వీకరణ ఉండదని సూచించారు. తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఆర్ఐ ఖదీర్, సర్పంచ్ సేవ్యానాయక్, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మోహన్‌రావ్ శనివారం కొల్లూర్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దరఖాస్తులు పరిశీలించిచారు. ఎంపీడీఓ శ్రీలత, సర్పంచ్ సౌజన్య, ఉపసర్పంచ్ నర్సింహచారీ, ఎంపీటీసీ తులసిరాం తదితరులు ఉన్నారు.

■ నవాబుపేట పరిధిలో ఇప్పటివరకు గ్యారంటీ పథకాల కోసం 4,982, రేషన్‌కార్డుల కోసం 480 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ శ్రీలత వివరించారు. శనివారం ఒక్క రోజే 2, 070 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

■ ఎంపీడీఓ జయరాములు కోయిల్‌కొండ మండలంలోని సూరారం, సంగనోనిపల్లి, పేర్కివీడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. సూరారం సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, అధికారులు నర్సయ్య, దివ్య పాల్గొన్నారు.

■ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండలం రాచాల, పొన్నకల్, మూసాపేట మండలం వేముల గ్రామంలో శనివారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను ఆయన పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు.

■ గండేడ్ మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలనకు 885 దరఖాస్తులు వచ్చాయి. అంచన్‌పల్లిలో 170, చెన్నాయిపల్లిలో 175, రంగారెడ్డిపల్లిలో 319, కప్లాపూర్‌లో 221 దరఖాస్తులు వచ్చాయి. ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, తహసీల్దార్ నాగలక్ష్మి, సూపరింటెండెంట్ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

■ మహమ్మదాబాద్ పరిధిలో పెద్దతండాలో 260, గువ్వోనికుంటలో 187, ముందలితండాలో 242 మంది దరఖాస్తులు ఇచ్చినట్లు తహసీల్దార్ యేసయ్య తెలిపారు. సర్పంచ్‌లు శ్రీదేవి, శాలీబాయి, నీలేష్, కేఎం నారాయణ, పాల్గుణ, ముకుందం తదితరులు పాల్గొన్నారు.

■ హన్వాడ పరిధిలోని వేపూర్‌లో ఎంపీడీఓ ధనుంజయగౌడ్ పాల్గొన్నారు. మొత్తం 1,000 దరఖాస్తులు స్వీకరించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు యాదిరెడ్డి, సర్పంచ్ సత్యమ్మ, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకట్రాములు పాల్గొన్నారు.

■ దేవరకద్ర మండల పరిధిలోని వెంకటాయపల్లిలో 320, గద్దెగూడెంలో 223 దరఖాస్తులు అందాయి. డీఆర్డీఓ పీడీ యాదయ్య, ఎంపీడీఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

■ మిడ్జిల్ పరిధిలో కొత్తపల్లిలో 311, అయ్యవారిపల్లిలో 341, మున్ననూర్‌లో 171, కొత్తూర్‌లో 259 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రాజునాయక్ తెలిపారు. ఎంపీడీఓ సాయిలక్ష్మి పాల్గొన్నారు.

■ భూత్పూర్ మండలంలో మద్దిగట్లలో 769, శేరిపల్లి (హెచ్)లో 200, పాత మొల్గరలో 304, హస్నాపూర్‌లో 383 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో మున్నీ తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీలో 938 దరఖాస్తులు వచ్చినట్లు కమీషనర్ నజీబ్ వివరించారు.

■ బాలానగర్ పరిధిలో మోతీఘణాపూర్‌లో 393, తిరుమలగిరిలో 324, గుండేడ్‌లో 309 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కృష్ణారావు, ఎంపీఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

■ మూసాపేట మండలంలో తహసీల్దార్ బ్రహ్మంగౌడ్, ఎంపీడీఓ స్వరూప బృందం కొమిరెడ్డిపల్లిలో 609, వేములలో 871దరఖాస్తులు స్వీకరించింది. తహసీల్దార్ ఘన్సీరాం, ఎంపీడీఓ మంజుల బృందం రాచాలలో 651, పొన్నకల్‌లో 525 దరఖాస్తులు తీసుకున్నట్లు సూపరింటెండెంట్ శివప్రసాద్ తెలిపారు.


మహబూబ్‌నగర్ 35వ వార్డులోని సంజయ్‌నగర్‌లో పోటెత్తిన ప్రజలు


మాచన్‌పల్లి తండాలో..


కుత్నేపల్లిలో..

డైరెక్టర్‌గా మేడిశెట్టి రామకృష్ణ

జడ్చర్ల టౌన్: వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్‌గా జడ్చర్లకు చెందిన మేడిశెట్టి రామకృష్ణ నియమితులయ్యారు. విజయవాడలో శనివారం ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో విజయభేరి అవార్డు పేరుతో నిర్వహించిన సభలో ఆయనను ఇంటర్నేషనల్ డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి ప్రకటించారు. అదే విధంగా 2023 ఏడాదికి గాను ఉత్తమ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా అవార్డు అందజేశారు. ఆయనను జడ్చర్ల వాసవీక్లబ్, వనితక్లబ్, ఆర్యవైశ్యసంఘాల ప్రతినిధులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



మక్తల్: రాష్ట్ర షూటింగ్ బాల్ పోటీలకు క్రీడాకారులు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం శనివారం తెలిపారు. ఎంపికైన క్రీడకారులు ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పలువురు అభినందించారు.